తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 03 ఆగష్టు 2025
పేజీలు : 8

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

తనిఖీ సమయంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది విధులకు గైర్హాజరు

సమయపాలన పాటించని డాక్టర్లు,సిబ్బందిపై ఆగ్రహం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని లేనట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు.విధులకు గైర్హాజరు కావడం, సమయపాలన పాటించకపోవడం వంటి వాటిని సహించబోమన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మంచి వైద్యం అందిస్తారన్న నమ్మకంతో నిరుపేదలు ప్రభుత్వాసుపత్రులకు వస్తారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ వైద్యులపై ఉందని అన్నారు.శనివారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆసుపత్రి తనిఖీ సమయంలో పలువురు డాక్టర్లు,సిబ్బంది అప్పటి వరకు విధులకు హాజరు కాకపోవటం, అలాగే కొందరు డాక్టర్లు, సిబ్బంది ఆలస్యంగా విధులకు రావడాన్ని గమనించారు. ఓపి రిజిస్టర్, డాక్టర్లు,సిబ్బంది హాజరు రిజిస్టర్,బయో మెట్రిక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. గైర్హాజరైన,ఆలస్యంగా విధులకు వచ్చిన డాక్టర్లు, సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయా విభాగాల వారిగా ఇలాంటి వారి వివరాలతో నివేదిక సమర్పించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ ను ఆదేశించారు.విధులకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, జనరల్ మెడిసిన్ వార్డ్, సర్జరీ వార్డ్ ,ఎమర్జెన్సీ ,సైక్రాటిక్ వార్డ్,తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి రోగులతో మాట్లాడారు.అత్యవసర చికిత్స విభాగంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న రోగితో మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని అడిగి వివరాలను కనుక్కున్నారు.అనంతరం బ్లడ్ బ్యాంకును సందర్శించి బ్లడ్ బ్యాంకులో ఎన్ని యూనిట్ల రక్త నిలువలు ఉన్నాయని ఆరా తీశారు. ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన సువిన్ అనే బాలుడు ఆసుపత్రికి రాగా,ఆ బాలునితో మాట్లాడుతూ ఆసుపత్రికి ఎందుకు వచ్చావని, ఏం



చదువుతున్నావని, ఏ పాఠశాలలో చదువుతున్నావని అడిగారు . జ్వరం కారణంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చినట్లు సువిన్ చెప్పాడు.హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ విజయకుమార్, డాక్టర్లు విజయానంద్ ,లక్ష్మణ్ తదితరులున్నారు.



## నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లాలో నేడు నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన మిగతా 2లో

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి
- హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం
- నియోజకవర్గంలో త్వరలోనే ముఖ్యమంత్రి పర్యటన



2



### కార్పొరేట్‌కు దీటుగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలను

## తీర్చిదిద్దుతా

3 కోట్ల 66 లక్షల రూపాయలతో త్వరలోనే సిటి స్కాన్ ప్రారంభించిన

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్ ఆగస్టు 02 (జనంసాక్షి)**

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన మిగతా 2లో

### కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో

## సోషల్ మీడియాది ముఖ్య పాత్ర

### సోషల్ మీడియా అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె..

**దమ్మపేట ఆగస్టు 2 (జనంసాక్షి):** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సోషల్ మీడియా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ స్థాయి నుంచి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని సోషల్ మీడియా పరిజ్ఞానాన్ని, ప్రాముఖ్యతను తెలియజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి ఇటీవల నియమితులైన సోషల్ మీడియా ఇన్‌చార్జులకు సమాజంలో జరుగుతున్న టెక్నాలజీతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వేగంగా చేరవేసే సాధనంగా సోషల్ మీడియాను ఉపయోగించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు.ప్రజలతో నేరుగా మమేకమయ్యే



వేదికగా సోషల్ మీడియా ఉండాలన్నారు. పల్లెపల్లెకు పార్టీ సంక్షేమ పథకాలు చేరేలా డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించాలని సూచించారు.యువతతో పాటు మహిళలు కూడా సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే స్పష్టమైన సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ముఖ్య నాయకులు,మహిళా నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జ్ లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

**హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం**

**నియోజకవర్గంలో త్వరలోనే ముఖ్యమంత్రి పర్యటన**

**తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 02 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు . శనివారం మండల కేంద్రంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను 100% నెరవేరుస్తుందని ,ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వమని ఆయన అన్నారు. మండలంలో గతంలో ఉన్న 12వేల రేషన్ కార్డులకు అదనంగా ,కొత్తగా 1200 రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. నూతనంగా మండలం ఏర్పాటు జరిగి నప్పటికీ నేటి వరకు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలోనే కార్యకలాపాలు జరుపుతున్నాయని ,దీనికోసం స్థానిక మార్కెట్ యార్డులో కొంత భూమిని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశామని, త్వరలోనే ఈ అంశంపై స్పష్టత వస్తుందని తెలిపారు . నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు సిసి రోడ్డు ఏర్పాటు , మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మరమ్మత్తులకు 12 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎల్లాపురం ,సుంకిశాల ,తునికి నూతల, తిమ్మాయపాలెం గ్రామాలలోని భూ సమస్యలపై త్వరలోనే పరిష్కారం చూపనున్నామని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే నియోజకవర్గంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 4000 ఎకరాల అసైన్డ్ భూములపై స్పష్టమైన ప్రకటన ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ స్పెషల్ ఆఫీసర్ సతీష్ తహసిల్దార్ అనిల్ కుమార్ జెడ్పి మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి , వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ ,దేవస్థాన కమిటీ చైర్మన్ నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గడ్డం సాగర్ రెడ్డి , శాగం రాఘవరెడ్డి ,ఆంగోతు పాండు, మేరావత్ ముని నాయక్ లాలు నాయక్,బాలు నాయక్ ,సరిరామ్ నాయక్, అనుముల అంజి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

నీట్ పీజీ ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.పరీక్ష కేంద్రంలో అభ్యర్థు లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారు లను ఆదేశించారు.నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు సూర్యాపేట జిల్లా నుండి మొత్తం 230 మంది అభ్యర్థులు హాజరుకానుండగా, ఇందులో సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 180 మంది, కోదాడలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో 50 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 2 కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు.అభ్యర్థులను ఉదయం 7 గంటల నుండి 8.30 గంటలలోపు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 8.30 గంటలకు తప్పనిసరిగా ప్రధాన గేటును మూసి వేయడం జరుగుతుందని వెల్లడించారు.పరీక్ష ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని,అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.నీట్ ప్రవేశ పరీక్షనుసజావుగా నిర్వహించేందుకు గాను, అవసరమైన అధికారులు, సిబ్బందితోపాటు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులను తనిఖీ చేసేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.ఈ సందర్భంగా పరీక్ష రాసే అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జయలత, తహసీల్దార్ కృష్ణయ్య తదితరులున్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం..

**10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం..**

**ప్రభుత్వ వైద్యశాల పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి..**




**కోదాద, ఆగస్టు 2 (జనంసాక్షి):** కోదాద ప్రభుత్వ వైద్యశాలను కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే 3కోట్ల 66 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రం అందుబాటులోకి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డాక్టర్ ముగ్గురు స్టాఫ్ నర్సులతో కలిపి జాతీయ రాబిస్ కంట్రోల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడంతో పాటు పుట్టుకతో బరువు తక్కువ ఉన్న పిల్లలందరికీ రిహాబిటేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి,వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహ, నాయకులు కేవల్ఎన్ ప్రసాద్, సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు, డాక్టర్ బ్రహ్మం, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు..

## కార్పొరేట్‌కు దీటుగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలను తీర్చిదిద్దుతా

విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కో ట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే 3కోట్ల 66 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రం అందుబాటులోకి వస్తుందన్నారు.ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డాక్టర్ ముగ్గురు స్టాఫ్ నర్సులతో కలిపి జాతీయ రాబిస్ కంట్రోల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడంతో పాటు పుట్టుకతో బరువు తక్కువ ఉన్న పిల్లలందరికీ రిహాబిటేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఆసుపత్రిలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,ఆర్డీవో సూర్యనారాయణ,డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు,ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ,కమిషనర్ రమాదేవి,వైద్యులు అభిరామ్,వైష్ణవి, నరసింహ,నాయకులు కేవల్ఎన్ ప్రసాద్,సామినేని ప్రమీల,కందుల కోటేశ్వరరావు,కమదన చందర్ రావు, మధు,ఈదుల కృష్ణయ్య,రామినేని శ్రీనివాసరావు, డాక్టర్ బ్రహ్మం,బాగ్దాద్,భాజాన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో నేడు బోనాల పండుగ

**కోదాడ, ఆగస్టు2( జనం సాక్షి):** నేడు కోదాడ పట్టణంలో ముత్యాలమ్మ ( బోనాల) పండుగ నిర్వహణ కోసం ఆలయ కమిటీ సభ్యులు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం బోనాల పండుగ సందర్భంగా పట్టణంలో సల్ల గూడు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో కుమ్మరి , చాకలి, మాదిగ కులస్తులు పాల్గొని అమ్మవారికి నైవేద్యం కోసం ఇంటింటికి తిరిగి తీసుకువచ్చిన మజ్జిగ అన్నం నైవేద్యంగా సమర్పిస్తారు. పట్టణంలోని బొడ్రాయి, కోట మైసమ్మ తల్లి, ముత్యాలమ్మ తల్లి గుడి, దండు మైసమ్మ తల్లి దేవాలయాల వద్ద నైవేద్యం అమ్మవార్లకు సమర్పిస్తారు. ఈ కార్యక్రమం గత శుక్రవారం నుండి మొదలైంది. మూడు రోజులుగా నైవేద్యం దీపారాధన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివారం సాయంత్రం పెద్ద ఎత్తున ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ను రంగుల కాగితాలతో ప్రభలను ముస్తాబు చేసి ర్యాలీగా దేవాలయాల చుట్టూ మూడు ప్రదక్షణలు చేయిస్తారు. ఇది తిలకించడానికి ఇతర జిల్లాల నుండి కూడా తరలివస్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొంటారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య ఈ పండుగ నిర్వహిస్తున్నారు. భక్తులు అందరూ సహకరించాలని ముత్యాలమ్మ కమిటీ, వ్యవసాయ కమిటీ సభ్యులు ,తెలిపారు.

# మాతృభాషతో పాటు ఆంగ్లభాష పై పట్టు సాధించాలి

**నేటి సాంకేతిక పరిజ్ఞానమును విద్యార్థులు అందిపుచ్చుకోవాలి : ఎన్నారై చెరుపల్లి శ్రీనివాస్, అశ్విన్**



**మిర్యాలగూడ, ఆగస్టు 2 (జనంసాక్షి)** ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే మాతృభాషతోపాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని సామాజిక సేవకులు ఎన్ఆర్ఐ చెరుపల్లి శ్రీనివాస్, చెరుపల్లి అశ్విన్ లు తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు వారు మూడు కంప్యూటర్లు, పిల్లలకు ఆట సామాగ్రిని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల సమితి ప్రధాన కార్యదర్శి యామిని వెంకటేశ్వర్లుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి డిజిటలైజేషన్ ప్రపంచంలో రాణించాలంటే ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని దానివల్ల ఎంతటి కష్టసాధ్యమైన లక్ష్యాన్ని సైతం సులభంగా అధిరోహించవచ్చని తెలిపారు. ఆంగ్ల భాష నలుగురితో మాట్లాడుతుంటేనే త్వరగా వస్తుందని ఎలాంటి సంకోచం లేకుండా ఇంగ్లీషులో మాట్లాడడం అలవాటు చేసుకోవాలన్నారు. నిరంతరం ఆంగ్ల భాషలో ప్రయాణం చేస్తే కచ్చితంగా ఇంగ్లీషును నేర్చుకోవడం సులభం అన్నారు. ప్రతి విద్యార్థి పై మానసిక ఒత్తిడి లేకుండా స్వేచ్ఛాయుతమైన బోధన విధానంతో వారిలో మార్పు తీసుకురావాలని సూచించారు. అనంతరం వారు పాఠశాల విద్యార్థులతో మమేకమై విద్యార్థులతో ముఖాముఖిగా ఆంగ్లభాష ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏ విధంగా చేరుకోవాలో వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చెన్నూరు రవికుమార్ తోపాటు ఉపాధ్యాయులు రాములు, నాగమణి, స్వాతి, మానస, భవాని, రేణుక, జయశ్రీ, శ్రావణి, నాగలక్ష్మి తదితరులున్నారు.

# భూ భారతిలో పేరుంటేనే భూమి భద్రం

## వ్యవసాయం వ్యాపారంగా మారింది

**రైతు చట్టాలపై అవగాహన ఉండాలి**
**రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్ కుమార్**
**అనుభవదారు కాలం రావాలి**
**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్**



**కారేపల్లి, అగష్టు02(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భూమికి భద్రత కల్పించటానికి రూపొందించిన భూ భారతిలో పేరుంటే భూమి హక్కు భద్రత ఉన్నట్లే అని తెలంగాణ భూ భారతి రూపకర్త, రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్‌కుమార్ అన్నారు. భూభారతి, రైతుహక్కులపై శనివారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో సునిల్‌కుమార్ మాట్లాడుతూ ధరణిలో లోపాల పుట్ట అని దానిని సవరించి రైతు భూమికి భద్రత, భరోసా కోసం తీసుకవచ్చిందే భూ భారతి అని అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 18లక్షల ఎకరాలు ధరణిలో ఎక్కలేదన్నారు. ఆ భూములకు హక్కు కల్పించటానికి భూ భారతిలో అవకాశం కల్పించటం జరిగిందన్నారు. దానికి భూ రెవిన్యూ సదస్సులలో 30 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటారని ఆశించామని, రైతులకు సరైన అవగాహన లేక పోవటంతో కేవలం 8.44 లక్షలు మంది మాత్రమే దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం జీవనవిధానం నుండి వ్యాపారం రూపారంతరం చెందిందని రాష్ట్రలో 10 లక్షల ఎకరాలలో కార్పొరేట్ సంస్థలతో ఒప్పంద వ్యవసాయం సాగుతుందన్నారు. ఈ ఒప్పంద వ్యవసాయంకు ఎలాంటి ఎంవోయు లేక పోవటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వ్యవసాయానాకి 174 న్యాయ చట్టాల సారంగా ఉందన్నారు. రైతు చట్టాలపై అవగాహనతో న్యాయ రక్షణ పొందవచ్చున్నారు. చట్టాలు వాడుకుంటేనే సాగు సాగుతుందాన్నరు.

ruTóe<SÁT ;+\+sy* `yÕs myTýr«

ధరణిలో అనుభవదారుని కాలం లేక పోవటంతో రైతులు తీవ్రనష్టపోయారని భూ భారతిలో ఆనుభవదారుని కాలం తీసుకరావాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కోరారు. ప్రాంతాల వారిగా చట్టాలు ఉన్నాయని వాటిని కాపాడుకుంటునే భూ భారతి పటిష్టంగా అమలు జరుగుతుందన్నారు. ఏజన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతరులు సోదరులుగా మసలుతున్నారన్నారు. ధరణిని తీసుకవచ్చిన కేసీఆర్ అనుభవదారుకాలంతొలగించి రైతు ఆత్మహత్యలు, భూతగాదాలకు కారకుడైనారని విమర్శించారు. ఈసందర్భంగా రైతులు తమ సమస్యలను రైతు కమీషన్ సభ్యులకు వివరించారు. నిషేదిత జాబితాలో పడిన భూములు, వారసత్వ భూమి బదాలాయింపు, కాస్తుకాలం వంటి సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. ఈకార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తహసీల్ధార్ అనంతుల రమేష్, ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఏవో బట్టు అశోక్‌కుమార్, నాయకులు తలారి చంద్రప్రకాశ్, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, మహమ్మద్ యాకూబ్ అలీ, అంగోత్ మత్రు, అజ్మీర ఈర్య, బానోత్ రూప్లా, గుగులోత్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.



# బనకచర్లపేరుతో బీఆర్ఎస్ రాజకీయం

**టీడీపీ బలోపేతంతో కేటీఆర్‌కు భయం పట్టుకుంది : టీడీపీ నేతలు**

**కారేపల్లి, అగష్టు02(జనంసాక్షి) :**
బనకచర్ల ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని టీడీపీ నేత మండెపూడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కారేపల్లిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్ము దోచుకతిన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం అధికారం చేజారటంతో ప్రజలను రెచ్చగొట్టేయత్నం చేస్తున్నారన్నారు. ప్రాంతీయ విద్వేషాలతో గద్దెనెక్కాలని చూస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ని చంద్రబాబు శిష్యుడని దెప్పిపొడుస్తున్న కేటీఆర్ తన తండ్రికి రాజకీయ బిక్షపెట్టింది చంద్రబాబు అని విషయం మరిచారన్నారు. కాళేశ్వరం,గొర్రెలు, లిక్కర్ స్కామ్ ల నుండి ప్రజల దృష్టిని మరల్చుటానికి బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు నష్టమంటూ ప్రాంతీయ విధ్వేషాలు రాజేయాలని చూస్తున్నారని ఆరోపించారు. స్ధానిక సంస్ధల ఎన్నికలపై టీడీపీ కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలలో పోత్తుల విషయమై రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు, జాస్తి జనార్ధన్ రావు, అరెం రామయ్య, దారావత్ రాజు, చిర్రా భద్రయ్య, గంగరబోయిన శ్రీనివాస్, మండలనాయకులు చిన్ని శ్రీనివాస్, కొత్త తిరుపతయ్య, నర్సింగ్ మాధవరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, సాయిన్ని సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలి

**బాలాజీ.. గేల్ ఇండియా సీనియర్ మేనేజర్**

**తుంగతుర్తి, ఆగస్టు 2(జనం సాక్షి):**
ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని గేల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ బాలాజీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురు పాఠశాలలో జైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జిమ్ ను ఏర్పాటు చేసి మాట్లాడారు ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో గేయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పల్లెల్లో జిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు నిత్యం వ్యాయామంతో పాటు జిమ్ ను చేయాలన్నారు. మారుమూల ప్రాంతంలోని ప్రజలను ఆరోగ్యంగా ఉంచేందుకు గేల్ సంస్థ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరికొన్ని గ్రామాల్లో జిమ్ లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులు వారిని శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొండగడుపుల యాకయ్య. సంస్థ ప్రతినిధులు కరుణాకర్, మధు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్న వేదిక.!!

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, ఆగష్టు 02(జనంసాక్షి)**
హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన విశిష్ట కార్యక్రమమని అన్నారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు అని తెలిపారు.ప్రజలతో కలసి ఉండటం వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారని తెలిపారు. ఎవరూ భయపడకుండా నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

**- డీఎల్పీవో రాంబాబు**



కారేపల్లి, అగష్టు02(జనంసాక్షి) :
ఇంటి పన్నులు వసూళ్లు డిసెంబర్ చివరినాటికి నూరు శాతం పూర్తి చేయాలని ఖమ్మం డివిజన్ పంచాయతీ అధికారు రాంబాబు ఆదేశించారు. శనివారం కారేపల్లి మండల పరిషత్ సమావేశమందిరంలో కారేపల్లి, కామేపల్లి మండలాల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో డీఎల్పీవో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రభలకుండా పారిశుధ్య పనులు నిరంతరం చేయించాలన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని బయటకు పంపించాలన్నారు. పంపించే మార్గం లేకుంటే నిల్వ ప్రదేశంలో అయిల్ బాల్స్ వేయటం, తిమోస్ పాస్ చల్లించాలన్నారు. పంచాయతీ పరిశుభ్రంగా ఉండేలా రహదారికి ఇరువైపుస పిచ్చిమొక్కలు, తుప్పలు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలతో సమన్వయంగా ఉంటూవ్యాధుల భారిన పడిన వారిని గుర్తించికి వారి కి వైద్యం అందేలా చేయాలన్నారు. ప్రతి గ్రామంలో డ్రైడే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. స్ధానిక సంస్ధల ఎన్నికలకు సంబంధించి మేజింగ్ స్టేట్‌మెంట్లు పంచాయతీ, వార్డుల వారిగా జాగ్రత్తపరచాలని సూచించారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి, తిరుమలాయపాలెం ఎంపీవో లు రవీంద్రప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

## స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల చదువులు ముందు పోయేది ఏట్లా?

## ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్



**దేవరకొండ, ఆగష్టు 02 (జనంసాక్షి)**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర శనివారం దేవరకొండకు చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8158కోట్ల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్య తరగతి విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల చదువు ఆగిపోవడానికి కంకణం కట్టుకొని గత బి ఆర్ ఎస్ మాదిరిగానే స్కాలర్షి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చెలగాటమాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ,పేద, మధ్యతరగతి విద్యార్థులు ముఖ్యమంత్రి క్యాబినెట్లో మినిస్టర్ పోస్ట్ అడగట్లేదని విద్యార్థులకు రావాల్సిన హక్కులు మాత్రం అడుగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచనలు చేసి బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్,బుడిగ వేంకటేష్, స్పందన,కోరే రమేష్,ముక్కు రవిందర్, రాకేష్ గణేష్,జగన్, నాయక్,వీరన్న,శివ,గంగా దర్, మణీత్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీలత కుటుంబానికి ఉచిత న్యాయ వాదన చేస్తాను

## న్యాయవాది దర్శనం నరసింహ భరోసా..!

కనగల్లు, ఆగస్టు 2 (జనంసాక్షి)
కులరహిత అహంకార ముసుగులో ప్రేమ పేరుతో మాటలకు నమ్మి మోసపోయిన సిరిపంగి ప్రేమలత ఆత్మహత్య విషయంలో ఆమె కుటుంబానికి తమ వంతు ఉచితంగా న్యాయ వాదన చేసి శ్రీలతను మోసం చేసిన జాల నాగరాజు తో పాటు అతని కుటుంబానికి కఠిన శిక్ష పడేలా తమ వాదనను వినిపించి న్యాయం చేస్తామని ప్రముఖ న్యాయవాది దర్శనం నరసింహ శ్రీలత కుటుంబ సభ్యులకు భరోసనిచ్చారు. శనివారం మండలంలోని దోరేపల్లి గ్రామంలోని శ్రీలత నివాస గృహానికి వెళ్లి 5వ రోజు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రేమకు కులం అడ్డు రాదని కానీ నాగరాజు వెనుక ఉన్న అగ్రకుల వ్యక్తులు అతనిని కాపాడడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా న్యాయం ముందు వాళ్ళ కుట్రలు కుతంత్రాలు ఏమాత్రం పనిచేయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన వెంట ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పుల్లెల పరమేష్, సుధాకర్, శంకర్, శ్రీలత కుటుంబ సభ్యులు ఉన్నారు.

**పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం:ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**

**గుర్రంపోడు:**



**ఆగస్టు 02 (జనంసాక్షి)**
పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.శనివారం గుర్రంపోడ్ మండలంలోని కొప్పోల్ గ్రామ క్రాంతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అర్హులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆరెస్ హయాంలో ఏ ఒక్క పేదవారికి రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో అనేక సంక్షేమ పథకాలు పొందలేక పోయారని,ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరాలనే ఉదేశ్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నజీర్, హకీమ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల శేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య,మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్ రెడ్డి, సీనియర్ నాయకులు చనమళ్ళ జగదీశ్ రెడ్డి,కంచర్ల విజయందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చనమళ్ళ యాదవ రెడ్డి,నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు, కొప్పోల్ మాజీ ఎంపిటీసీ ఆవుల వెంకన్న, మాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొర్ర గౌతమి - రాంసింగ్ నాయక్



యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ మండలం మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ శనివారం ఎన్నికైయ్యారు. ఈమేరకు శుక్రవారం యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి. రాష్ట్ర ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ లు ఒక ప్రకటన విడుదల చేశారు.కాగా యువజన కాంగ్రెస్ నిర్వహించిన ఇందిరా ఫెలో. శక్తి అభియాన్ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు. నియామకం చేసినట్టు తెలిపారు. కాగా మొన్నటి వరకు గౌతమి మైనంపల్లి ఎంపీటీసీగా కొనసాగుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మైనంపల్లి లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గౌతమి భర్త రాంసింగ్ నాయక్ ఎమ్మెల్యే బాలునాయక్కి ప్రధాన అనుచరీడుగా ఉన్నారు తన ఎన్నికకు సహకరించిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్కి, ఇంచార్జ్ కృష్ణ అలువరు,శక్తి అభియాన్ ఇంచార్జ్ మనీష్ శర్మ . రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ .ఇంఛార్జి ఖాలీద్ కి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కి. శక్తి అభియాన్ రాష్ట్ర ఇంఛార్జి సౌజన్య కి.శివాలాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వగ్గు జనార్ధన్ అందించిన సేవలు ఆదర్శనీయం



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :**
ఎంపీపీఎస్ నామవరం ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వగ్గు జనార్ధన్ ఉద్యోగ విరమణ అభినందన సభను శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన వగ్గు జనార్ధన్ రోజా రమణి దంపతులను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, బంధువులు ఘనంగా సన్మానించారు.అనంతరం సభకు హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విద్యా రంగంలో జనార్ధన్ అందించిన సేవలు ఆదర్శనీయమని అన్నారు. ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.ఉపాధ్యాయులుగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మోతె మండల అధ్యక్షులు వూట్కూరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి కిరణ్, ఆ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కేంద్రీయ విద్యాలయం లో రోటరీ క్లబ్ వారిచే హెల్త్ క్యాంపు

## కంటి మరియు దంత వైద్య శిబిరం లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, ఆగష్టు 2(జనం సాక్షి)
స్థానిక కేంద్ర ప్రభుత్వ కేంద్రీయ విద్యాలయంలో చిన్నారులైన విద్యార్థినులకు రోటరీ క్లబ్ వారు అధ్యక్షులు శ్రీ పలుగుల ఆగేశ్వరరావు ఆధ్వర్యంలోకన్ను మరియు దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు మరియు రోటరీ చెట్ల నాటడంలో భాగంగా 1000 చెట్లు కేంద్రీయ విద్యాలయ ఆవరణలో నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి విద్యాలయ ఆవరణలో చెట్లు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం విద్యాలయంలో ఏర్పాటుచేసిన కంటి మరియు దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రామలింగం పాల్గొనడం జరిగింది మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా భువనగిరి రోటరీలకు సేవా కార్యక్రమాలు విమగ్నమై వైద్య విద్య మంచినీటి రంగాలలో చేసిన కృషిని అభినందించారు ముందు ముందు చేపట్టే కార్యక్రమాల్లో తమ సహకారం ఉంటుందని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో రోటరీ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ కోశాధికారి ఇటిక్యాల దేవేంద్ర చారి, మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ హనుమంత్ రెడ్డి, గడ్డం జాన ప్రకాష్ రెడ్డి, బాలేశ్వర్, మాజీ కార్యదర్శి సత్యనారాయణ




రెడ్డి అశోక్ కుమార్ గౌడ్ రమేష్ బాబు బండారి శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు బర్రె జాంగిర్ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ తంగళ్ళపల్లి రవికుమార్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆళ్వారుల అనుగ్రహం అనిర్వచనీయం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణ శనివారం పురస్కరించుకొని ఆండాళ్ గోష్ఠి భక్త బృందం ఆధ్వర్యంలో దివ్య ప్రబంధ సేవాకాలం నిర్వహించారు. ఆల్వార్లు రచించిన నాలుగువేల ప్రబంధ పాశురాలు పఠించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక మండపంలో విశేష అర్చనలు నిర్వహించారు.శ్రావణ శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు వేణుగోపాలాచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, ఆండాళ్ గోష్ఠి భక్త బృందం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి



**చండూరు, ఆగష్టు 2 (జనంసాక్షి) :** నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడి మరో మారు మానవత్వం చాటుకున్నారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు నియోజక వర్గం చండూరు మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల రమేష్ గౌడ్ కి హృదయ స్పందన ( హార్ట్ బీట్ ) తక్కువ ఉండటంతో అత్యవసరంగా పేస్ మేకర్ అమర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలా అని బాధ పడుతున్న తరుణంలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రమేష్ పరిస్థితి ని మునుగోడు శాసనసభ్యులు రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాగా వెంటనే స్పందించిన రాజ్ గోపాల్ రెడ్డి ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు అవసరమైన లక్ష రూపాయలు రమేష్ కుటుంబానికి అందేశారు. ఆపదలో సహాయం చేసి ప్రాణం నిలబెట్టడంతో ఆ నిరుపేద కుటుంబం ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి చేసిన సహాయానికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

# కామ్రేడ్ బరిగెల వెంకయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం..



**చండూరు, ఆగష్టు 2 (జనంసాక్షి) :** చండూరు రైతు సేవా సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు, సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బరిగెల వెంకయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం చండూరు మండలం కొండాపురం గ్రామంలో బరిగెల వెంకయ్య స్మారక స్థూపావిష్కరణ చేసి, అనంతరం గ్రామ కార్యదర్శి గద్దం నవీన్ అధ్యక్షతన జరిగిన రెండవ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ బరిగెల వెంకయ్య కమ్యూనిస్టు పార్టీ నిబద్ధతగల కార్యకర్తని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన లేని లోటు సీపీఐ పార్టీకి తీరనిదన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం, కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం నిరంతరం పోరాటం చేసిన బరిగెల వెంకయ్య లేని లోటు ఈ ప్రాంతానికి తీరనిదన్నారు. పార్టీ చేసిన ప్రతి పోరాటంలో వెంకయ్య ముందుండేవాడని గుర్తుచేశారు. ఈ వర్ధంతి సభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు, మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, ఇరిగి సంజీవ, బండమీద వెంకన్న, దోటి వెంకన్న, కర్నాటి వెంకటేశం, సిహెచ్. ఊషయ్య, గద్దం పరమేశ, ఇరిగి గోపయ్య, బోయపల్లి అంజయ్య, గద్దం యాదయ్య, బరిగెల శ్రావణ్ కుమార్, వెంకయ్య కుమారులు సైదా వెంకట దాస్, మోహన్ దాస్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి శైలజ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 2(జనం సాక్షి): వ్యవసాయ పరికరాలపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ శైలజ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరికరాల గురించి వివరిస్తూ.. ప్రేయర్స్ రోటవేటర్, స్పీడ్ కం పార్జి లేజర్, డ్రిల్, ట్రాక్టర్ తో నడిచే పనిముట్లు, డిస్కవరో కల్టివేటర్, ఫ్రిడ్జ్ వాల్ బండ్ ఫార్మర్, బ్రష్ కట్టర్ పవర్ టిల్లర్, గడ్డి కట్టలు కట్టే యంత్రం, ఇతర యంత్రలు అందుబాటులో ఉన్నావని తెలిపారు. కావలసిన రైతులు దరఖాస్తు ఫామ్ తో పాటు భూమి పాసుబుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ట్రాక్టర్ పరికరాలు కావలసిన రైతులు ట్రాక్టర్ ఆర్సితోపాటు ఒక ఫోటో ఈనెల 5వ తారీఖు నుండి మీ సంబంధించిన వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. లక్షకు పైగా సబ్సిడీ ఉన్న యంత్రాలను రైతు సంఘులకు మాత్రమే కేటాయించడం జరిగిందని, వ్యక్తిగత రైతులకు ఇవ్వబడవని తెలిపారు.

## వైశ్య రాజకీయ రణభేరి మహాసభకు తరలి రావాలి



**సూర్యాపేట ప్రతినిధి, (జనంసాక్షి):** మేమెంతో మాకంత అనే నినాదంతో నేడు హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు డాక్టర్ కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో వైశ్య రాజకీయ రణభేరి సభకు పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక,సామాజిక, సేవా రంగంలో ముందుండి నడిపించే వైశ్యులు రాజకీయంగా వెనకబాటుకు గురవుతారని అన్నారు. ఆర్యవైశ్యుల హక్కులు సాధనకు, ఐక్యతను చాటేందుకు నేడు హైదరాబాద్ లో జరిగే రాజకీయ రణభేరి సభను విజయవంతం చేసి రాజకీయంగా ఆర్యవైశ్యుల సత్తా ఏమిటో తెలిసే విధంగా కదలి రావాలని కోరారు.నేటి 11 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ సహకారంతో రెండు బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# భళా.. బాలిక

### బరిలోకి దిగితే పతకాల మోత మోగాల్సిందే..!!

### స్వసక్తితో రాణించి విజయాలు సాధిస్తున్న తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు




**దేవరకొండ, ఆగష్టు 02 (జనం సాక్షి)** దేవరకొండ పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు బరిలో దిగితే పథకాల మోత మోగాల్సిందేనని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.హరిప్రియ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో,పట్టుదలతో రానిస్తే భవిష్యత్తు బంగారు మయం అవుతుందని, భయం వీడితే విజయం సొంతం అవుతుందని వారు అన్నారు. తమ కళాశాల విద్యార్థినులు ఈ మధ్య కాలంలోనే నల్గొండ లో మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ మీట్ రాష్ట్ర స్థాయి ఎంపిక ల్లో ఆరు బంగారు పథకాలతో ప్రభంజనం సృష్టించారని గుర్తు చేశారు. వీటితోపాటు మరల నల్గొండలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటి ల్లో ప్రతిభ చాటి బంగారు పతకాలు సాధించడం కళాశాలకే గర్వకారణం అని అన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థినీలు బి .శివాని సీనియర్ రంగం లో, ఆర్. సుమలత,ఆర్. శివాని, ఆర్.సౌజన్య, ఆర్.శ్రావణి, బి.సంధ్య, ఎస్.సౌజన్య, ఆర్.శ్రావణి,జూనియర్ రంగంలో బంగారు పథకాలు సాధించారని తెలిపారు.వి. ప్రతిష్ట, ఏ. శిరీష సీనియర్స్ రంగంలో సిల్వర్ పథకాలు,ఏ. నందిని జూనియర్ రంగంలో సిల్వర్ పథకాన్ని సాధించారని తెలిపారు. సీనియర్ రంగంలో ప్రతిభను కనబరిచిన ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి లో జరగబోయే యోగా కాంపిటీషన్స్ ఆదిలాబాద్ లో ఈ నెల 6,7 తేదీలలో పాల్గొంటారని అన్నారు. మిగిలిన ఆరుగురు విద్యార్థులు జూనియర్ రంగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు..వైస్ ప్రిన్సిపల్ ఎన్. శ్వేత,పిడి జి. మహేశ్వరి, అధ్యాపకులు పథకాలు సాధించిన విద్యార్థినులకు ప్రశంసించారు.

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణకు

## గౌడ కులస్తులు సహకరించాలి

### ఐతగోని వెంకటేశం గౌడ్



**గుర్రంపోడు:ఆగష్టు 02(జనంసాక్షి)** బహుజన వీరుడు,గౌండ్ల కులస్తుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న, గౌడ్ విగ్రహావిష్కరణకు గుర్రంపోడు మండలంలోని గౌడ కులస్తులందరూ తమవంతు సహాయ సహకారాలు అందించి విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని గుర్రంపోడు మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఐతగోని వెంకటేశం గౌడ్ అన్నారు.శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఆగష్టు 18 వ తేదీన విగ్రహావిష్కరణ చేపడతామని ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు,గౌండ్ల కులస్తులు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# చిన్నపిల్లలపై తల్లితండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

## డాక్టర్ భరత్ సింగ్ ఎంబిబిఎస్ ఎండి



**కొండమల్లేపల్లి, ఆగస్టు 2 (జనంసాక్షి):** చిన్న పిల్లలు ఉన్న ఇల్లు ఎంత అందంగా ఉంటుందో చెప్పక్కర్లేదు. ఆరేళ్ల వరకు పిల్లల మానసిక ఎదుగుదల వేగంగా ఉంటుంది. వారి స్వచ్ఛమైన మనసు తల్లిదండ్రులు, సమాజం ఏం నేర్పిస్తే అదే నేర్చుకుంటుంది. అలాగే అనేక కొత్త విషయాలు కొత్త పనులు మాటలు నేర్చుకునేందుకు సిద్ధంగా ఉంటారు. అందుకే తల్లిదండ్రులు వారి పెంపకం విషయంలో చాలా జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా పిల్లల మాట తీరు, వాతావరణం పిల్లలకి అనుగుణంగా ఉండాలని ఎంబిబిఎస్ ఎండి, జనరల్ మెడిసిన్, జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రభుత్వ వైద్య మెడికల్ కళాశాల ప్రముఖ వైద్య నిపుణులు, డాక్టర్ భరత్ సింగ్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు మనిషి ఆరోగ్యంగా ఉండడం చాలా ముఖ్యమని పిల్లలు పెద్దలు ఆరోగ్యం కాపాడుకోవడానికి కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటించాలన్నారు. మరి ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలపై తల్లిదండ్రులు పిల్లలకు టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్ల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి లేదంటే ప్రమాదమే అని అన్నారు. వేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ డబ్బాలలో ఉంచడం ద్వారా రుచి, వాసన కోల్పోడంతో పాటు కొన్ని రకాల విష పదార్థాలు ఏర్పడతాయని ఇవి చిన్నారుల అవయవాలపై ప్రభావం చూపుతాయి. నాణ్యత ప్రమాణాలు తక్కువగా ఉండే వాటర్ బాటిళ్లు, లంచ్ బాక్సులు వాడటంతో అందులోని కెమికల్స్ పొరలుగా ఆహారంలో కలిసి ప్రాణాంతక వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం అని పిల్లల శారీరక, మానసిక భావోద్వేగ అభివృద్ధికి తల్లిదండ్రుల సంరక్షణ, మార్గదర్శకత్వం చాలా అవసరం పిల్లల భద్రత, విద్య, సంక్షేమం కోసం తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. పిల్లల శారీరక భద్రత, మానసిక ఆరోగ్యం, విద్య, మంచి ఆరోగ్యం, తెలివైన సమాచారం, పిల్లలతో ఎక్కువ సమయం గడపడం చాలా అవసరం అని కొంత మంది తల్లిదండ్రులు పిల్లల స్కూల్ టీచర్ల గురించి సరదాగా మాట్లాడుతారు. కానీ అది తప్పు వారి ముందు టీచర్ల గురించి, చదువు గురించి చెడుగా మాట్లాడకండి. ఎందుకంటే మీ మాటలు వింటే పిల్లల మనస్సులో ప్రతికూల భావన మొదలవుతుంది. దీంతో వారికి చదువు పట్ల నిర్లక్ష్యంగా ఉంటాడు. కనుక మీ పిల్లల ముందు చదువు, ఉపాధ్యాయులకు పూర్తి గౌరవం ఇవ్వండి. అలాగే మీ పిల్లలు చదువులో వెనకపడుతుంటే కనుక వారిని ఉత్సాహ పరచండి. కానీ తిట్టడం, కొట్టడం, వారి ముందు వేరే పిల్లలను పొగడటం లాంటిది చేయకండి. ఇలా చేస్తే పిల్లలు ఇంకా డల్ అవుతారు. మీకు జరిగిన అవమానాలు గొడవల గురించి మీ పిల్లల ముందు ప్రస్తావించకండి. అలాగే భార్య భర్తల మధ్య ఎన్ని కలతలు ఉన్న పిల్లల వరకు మీ విషయాలు తీసుకురాకండి. ముఖ్యంగా వారి ముందు గట్టి గట్టిగా అరవడం, గొడవ పడటం లాంటిది చేస్తే మీ పిల్లలు మెంటల్ చాలా డిస్టబ్ అవుతారు. ఎందుకంటే పిల్లలకు అమ్మ నాన్న అంటే ఒక ఎమోషన్. అది బ్రేక్ అవుతుంది అంటే వారు మనసుక తీసుకోలేరు. తల్లి తండ్రి ఇద్దరిలో ఒకరు లేక పోయిన పిల్లల ఎదుగుదలపై చాలా ప్రభావం పడుతుంది. కనుక మీ మధ్య ఎన్ని మనస్పర్థలు ఉన్న మీ పిల్లల కోసం సర్దుకు పోవడం మంచిదన్నారు. ముఖ్యంగా పిల్లలకు సెల్ ఫోన్ అలవాట్ల నుండి దూరంగా ఉంచాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంటే అదే క్రమశిక్షణ స్వభావం పిల్లలు నేర్చుకుంటా రన్నారు. ఇంట్లో ఉన్న తీరిక సమాయాలలో పిల్లల ముందు ఆర్థిక లావాదేవీలు, అనారోగ్య విషయాలు, మంత్రాలు దెయ్యాలు భూతాల గురించి చర్చించకపోవడం మంచిదన్నారు. ఆయిల్ ఫుడ్, జంక్ ఫుడ్, పిజ్జాలు, మసాలాలతో కూడిన బిర్యానీలు పిల్లలకు దూరంగా ఉంచాలన్నారు. సాధ్యమైనంత వరకు ఇంట్లోనే వేడివేడిగా తినే అలవాటు నేర్పాలన్నారు. చిన్నపిల్లలకు ఎక్కువగా పాలు, గుడ్లు, పెరుగు, చేపలు వివిధ రకాల పండ్లను తినే అలవాటు చేయాలన్నారు. పిల్లలు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటే కుటుంబం కూడా సంతోషంగా ఉంటుందని తెలిపారు.

### రాజకీయ లబ్ధి కొరకు తెలుగు ప్రజల మధ్య

# విద్వేషాలు సృష్టించొద్దు

### టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్..



**మిర్యాలగూడ, ఆగస్టు 2 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని గమనించిన బిఆర్ఎస్ పార్టీ స్వార్థ రాజకీయ లబ్ధి కోసం తెలుగు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడిన దశాబ్ద కాలం దాటిన తర్వాత బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ తెలుగు ప్రజల మధ్య చిచ్చులు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఆ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయం ప్రజాక్షేత్రంలో నిరూపించాలని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రాజెక్టు అంశాన్ని అనుకూలంగా జగన్మోహన్ రెడ్డికి సానుకూలంగా ప్రవర్తించినప్పుడు ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ బలపడితే బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందనే భయంతో తెలంగాణ ప్రజలను రెచ్చగొడితే రాష్ట్రంలోని తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు తిరగబడితే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతి మరొక్కసారి పునరావృతం అవుతుంది అని హెచ్చరించారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



**దేవరకొండ, ఆగష్టు 02(జనం సాక్షి)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజాం నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామ ప్రజల రుణం తీర్చుకునేందుకు గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ,గ్రామ వాసి, యువజన కాంగ్రెస్ పార్టీ డిండి (గుండ్లపల్లి) మండల కార్యదర్శి వింజమూరి సత్యనారాయణ అన్నారు. శనివారం సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పడిన నిజాం నగర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో గ్రామ పంచాయతీనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, గ్రామ ప్రజల అభ్యున్నతికి పాటుపడతానని హామీ ఇచ్చారు. గ్రామ సమస్యలను పరిష్కరించడానికి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలలో అభివృద్ధి సాధించడానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇస్తున్నారు.

## జీవిత బీమాతో కుటుంబానికి ధీమా

### టీజీబి ఏజీఎం విజయ భాస్కర్ గౌడ్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 2 (జనంసాక్షి):** జీవిత బీమాతో కుటుంబానికి ధీమాగా ఉంటుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఏజీఎం విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని దేవరోని తండా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇస్లావత్ మోతిలాల్ భార్య ఇస్లావత్ పద్మ (నామినీ)కి శనివారం ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం కింద రెండు లక్షల బీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత బీమా కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులందరూ తప్పకుండా ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ, సురక్ష భీమలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. భీమా పథకాలు మా బ్యాంకులో ఉన్నాయని అందరూ ఈ పథకాలలో చేరి కుటుంబాలకు ధీమాగా ఉండాలని ఆయన కోరారు. వారివెంట చీఫ్ మేనేజర్ దేవేందర్, నోడల్ ఆఫీసర్ రాజశేఖర్, బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ హర్ష, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సిఎఫ్ఎల్ సిబ్బంది జి. అంకులమ్మ, మహేష్, హేమ, ఫీల్డ్ ఆఫీసర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### అసైన్డ్ భూమి పట్టా కలిగిన సాగుదారులపై

## ఫారెస్ట్ అధికారులు నిర్బంధం ఆపాలి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

### కంబాలపల్లి ఆనంద్

**పి.ఏ.పల్లి,ఆగష్టు 02(జనంసాక్షి)** పి.ఏ.పల్లి మండలంలోని ఘాట్ నెమలిపురం గ్రామంలో సాగుదారుల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ 1983 సంవత్సరంలో ఎస్సీ కులం,ఇతర పేదలకు చెందిన వారికి ప్రభుత్వం భూమి అసైన్డ్ చేసి పట్టాలు పొందిన 22 మంది సాగుదారులపై ఫారెస్ట్ అధికారులు సాగు చేయకుండా ట్రాక్టర్లను అడ్డుకొని పోలీస్ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తూ సాగు చేయకుండా ఆటంకం కలిగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ,ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే చేయించి హద్దులు గుర్తించి వేధింపులు మరియు నిర్బంధాలు ఆపి మా భూములు మాకు ఇవ్వాలని లేని ఎడల ఇతర ప్రజా సంఘాలతో కలిసి భూములు సాధించేవరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కావలి కృష్ణయ్య,భూమి సాగుదారుల సాధన కమిటీ సభ్యులు బుర్రి ఆంజనేయులు, రామలింగం, చంద్రమౌళి,వెంకన్న,ఎల్లేశ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు సహకరించాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బీసీ బిల్లుకు బిజెపి పెద్ద అడ్డం గా మారిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు శనివారం ఒక ప్రకటనలో అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లు విషయంలో సహకరించక పోవడం సరికాదన్నారు.కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ అమలుకు సంబంధించి ద్వంద వైఖరి అవలంబిస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా కాలయాపన చేయడం పట్ల రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అరవింద్, లక్ష్మణ్ మౌనం వీడనాడాలన్నారు.బీసీ బిల్లు ఆమోదించేలా చర్యలు తీసుకోకపోతే వారు తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు.బీసీ బిల్లు ఆమోదం పొందే విషయంలో కాంగ్రెస్, బీజేపీ సమన్వయంతో పని చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

# ఈ నెల 4న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 4న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మ్యాక్సీ క్యూర్ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# లిఫ్ట్ కాలువల పరిస్థితి ప్రభుత్వానికి పట్టదా!

**చెత్తాచెదారంతో నీటిపారుదలకు అడ్డుకట్ట**

**అధికారులు మరమ్మతులు చేయించాలని వినతి**



**మునగాల, ఆగస్టు 2(జనంసాక్షి):** కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ ఎల్ 30-31 కాలువల పరిస్థితి శిధిలావస్థలో ఉన్నాయని, అనేకసార్లు ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగిందని కొక్కిరేణి లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ కి సాగు నీటి విడుదల చేయడం జరిగిందని, కాలువలు శిధిలావస్థలో ఉండి మట్టితో పూడిపోయి చెట్టు చామ గడ్డితో అల్లుకుపోయి నీళ్లు చివరి ఆయకట్టు రైతులకు వెళ్లలేని పరిస్థితి వచ్చిందని వాపోయారు. గత్యంతరం లేక రైతులు శ్రమదానంతో కాలువలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించే ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కాలువలను పరిశీలించి వాటికి మరమ్మతులు చేయవలసిందిగా లిఫ్ట్ ఇరిగేషన్ రైతాంగం కోరారు.



## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించిన కోదాడ జర్నలిస్టులు

**మునగాల, ఆగస్టు 2(జనంసాక్షి):** మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ నియోజకవర్గ మహాన్యూస్ రిపోర్టర్ తోటపల్లి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట శ్రీనులు పాల్గొని మాట్లాడుతూ, మహాన్యూస్ ఎండీ మారెళ్ల వంశీకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులు సామాజిక కార్యక్రమాలు చేస్తూ మిగిలిన వారికి ఆదర్శంగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని, అలాగే భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ఇతరత్రా కార్యక్రమాలను వివరించి అందరి మన్ననలు పొంది రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పనిచేస్తూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు చెరుకుపల్లి శ్రీకాంత్, చీమ చంద్రశేఖర్, ఏపూరి సునీల్, బండ్ల దాస్, కొమ్ము వెంకటేష్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, శ్రీకాంత్ ఆశ్రమ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## రహదారి పునరుద్దరణకు నిధులు మంజూరు

**పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె**

**ఖమ్మం ఆగస్టు 2, (జనంసాక్షి):** ఖమ్మం టు దేవరపల్లి హైవేలో అశ్వారావుపేట సమీపంలో రోడ్డు డ్యామేజ్ అయినందున దాని పునరుద్ధరణ కు ఎమ్మెల్యే బిజారె ఆదినారాయణలి గారు నిధులు రాబట్టారు ఈ క్రమంలో వి కే డి వి ఎస్ కాలేజ్ నుంచి రింగ్ రోడ్డు వరకు బీటీ రోడ్డు పునరుద్దరణతో దాని రెండు వైపులా 8.75 మీటర్లు రెండు వెడల్పు విస్తరించనున్నారు రూ.10 కోట్లతో బీటీ రోడ్డు సెంట్రల్ లైటింగ్ డ్రైనేజ్ డివైడర్ లు ఏర్పాటు చేయనున్న పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి తరలిరండి

**గోపిరెడ్డి రమణారెడ్డి**



**బూర్గంపహాడ్ ఆగష్టు 02 జనంసాక్షి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్లో సోమవారం జరగనున్న నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరవుతారని, సమావేశానికి మండలంలోని మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ, సొసైటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు**

**ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర**



**మిర్యాలగూడ, ఆగస్టు 2 ( జనంసాక్షి)** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజులు అన్నారు. గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని మత్తుపదార్థాలను అరికట్టాలని సోషల్ బెట్టింగ్ యాప్లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మిర్యాలగూడలో ముగిసింది. ఈ సందర్భంగా ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులని అలాంటి యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. సరదాల కోసం చెడు అలవాట్లను నేర్చుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. చిన్నప్పటినుంచి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలు ఎదిగేందుకు యువత కృషి చేయాలని కోరారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ దూరంగా ఉండాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. మంచిగా చదివి ఉన్నత స్థానాలు ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రాంతాలలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటి కప్పుడు యువత అర్థం చేసుకొని దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో పెరిగిపోతున్న గంజాయి,డ్రగ్స్ సోషల్ మీడియా యాప్ల విషయం పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో యువతను మతం, మతోన్మాదం వైపు మళ్లించే ప్రయత్నాలు పాలకులు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకి పెరిగిపోతుందని ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. దీనికి తోడు గంజాయి, డ్రగ్స్, సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్ ల ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భూతాన్ని తరిమికొట్టే విధంగా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి యువత ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముప్పా రామారావు, సామాజికవేత్త డాక్టర్ మునీర్, సిపిఎం జిల్లా నాయకులు వినోద్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరుశురాములు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు,జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పతాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లా బిక్షం, వదూద్, శ్రీను నాయక్, ఆశీర్వాదం, రవి నాయక్, నాగేంద్రప్రసాద్, ఐద్వా నాయకురాలు అరుణ తదితరులు

**ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర**

గంజాయి,డ్రగ్స్ అరికట్టాలని సోషల్ మీడియా బెట్టింగ్ వ్యాపాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం జులై 24న జిల్లాలో యువ చైతన్య సైకిల్ యాత్రను చేపట్టారు. నకిరేకల్ ల ప్రారంభమైన యాత్ర 25 మండలాలు 6 మున్సిపాలిటీలు 450 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టారు. ఊరువాడ తిరుగుతూ గ్రామాలలో ఉన్న పాఠశాలలో అవగాహన సదస్సులో నిర్వహిస్తూ చైతన్య పరిచారు. మండల కేంద్రాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో సైకిల్ యాత్ర చేపడుతుండగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యాత్రకు మద్దతు తెలిపారు. గ్రామస్థాయిలో విస్తరించిన గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం డివైఎఫ్ఐ చేపట్టిన యాత్రను పలు అభినందించారు. చివరిగా శనివారం మిర్యాలగూడలో యాత్ర ముగిసింది. ముగింపు సభ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యాత్ర చేపట్టిన నాయకులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శాలువ పూలదండలతో సత్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ల మహేష్ ఆధ్వర్యంలో యాత్ర బృంద సభ్యులు పుల్లెంల శ్రీకర్, వి. మహేష్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, గద్దపాటి సుధాకర్, పోకుల శశిధర్, బొడ్డుపల్లి నరేష్, రాజేష్, సాయి తేజ యాత్రలో ఉన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**కోదాడ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ టౌన్ ఆగస్టు 02 ( జనంసాక్షి )** ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.శనివారం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలందరూ అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకోవాలని అమ్మవారి కరుణా కటాక్షంతో పట్టణం అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతుందని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకట నారాయణ,రామినేని శ్రీనివాసరావు,ఈదుల కృష్ణయ్య, కేవిఎన్ ప్రసాద్, డాక్టర్ బ్రహ్మం, హాస్పిటల్ సూపరిండెంట్ దశరథ,కమిషనర్ రమాదేవి సుశీల రాజు తదితరులు పాల్గొన్నారు.





## నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సమావేశంలో పాల్గొన్న మత్తే వెంకటేశ్వరరావు

**దమ్మపేట ఆగస్టు 2 (జనంసాక్షి):**
కేరళ రాష్ట్రంలో నిర్వహిస్తున్న నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డక్ సేవక్ ఆలిండియా వర్కింగ్ కమిటీ రెండు రోజుల సమావేశం ఆలిండియా(ఎన్ యుజిడిఎస్)అధ్యక్షులు కొప్పుల వెంకటరమణ అధ్యక్షతన కేరళ స్టేట్ కొట్టాయం పట్టణం పిడబ్ల్యుడి రెస్ట్ హౌస్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానకు ముఖ్య అతిధిగా కొట్టాయం (కేరళ) ఎంపీ.ఫ్రాన్సిస్ జార్జ్ పాల్గొని 8వ వేతన సంఘం లో గ్రామీణ తపాలా ఉద్యోగులను పర్మినెంట్ చేయ్యాలి అని పెన్షన్,మెడికల్,సౌకర్యం కల్పించాలని పార్లమెంటు లో మాట్లాడి కమ్యూనికేషన్ మంత్రి ద్వారా 8వ వేతన సంఘం లో పొందుపరిచి గ్రామీణ తపాలా ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంకు ఎన్ యుజిడిఎస్ జనరల్ సెక్రటరీ మురళీ ధరన్,ఫైనాన్స్ సెక్రటరీ ఎం మురళీ తో పాటు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు,సర్కిల్ సెక్రటరీ లు పాల్గొని విజయవంతం చేసారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల తెలంగాణ సర్కిల్ సెక్రటరీ మత్తే వెంకటేశ్వరరావు,ఆంధ్ర సర్కిల్ సెక్రటరీ యోగి రెండు రాష్ట్రాల సమస్యలను సభ ముందుంచి డైరెక్టరేట్ లో పరిష్కరించాలని కోరారు. రేపు జరిగే సమావేశంలో దేశం లో గల అనేక గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలపై తీర్మానాలు ఆమోదించి ప్రభుత్వానికి డిమాండ్స్ పంపి సమావేశాలు ముగింపు జరుగుతుందని తెలిపారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ..

**బూర్గంపహాడ్ ఆగస్టు 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్ కు చెందిన పలువురు పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని కలిసి ఎస్సీ కమిటీ హాలు అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేశారు. కమిటీ హాలు మరమ్మతులు చేయాలని, నిరుపయోగంగా ఉందని నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం లో పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు దానికి సంబంధించిన పనులు ఎస్టిమేషన్ వేసి పనులు ప్రారంభం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానికులు వెంటనేఎమ్మెల్యేకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

## మృతునికి నివాళులర్పించిన మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్ ఆగస్టు 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని ముసలిమడుగు పంచాయతీ సందెళ్ల రామాపురం గ్రామానికి చెందిన దేగల కోటేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.. ఈ విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆయన నివాసానికి వెళ్లి దేగల కోటేశ్వరరావు భౌతికదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం దహన సంస్కారాల కోసం రూ. 10వేలు కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుర్సం వెంకన్న, భూక్యా మోహన్, వాసం నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మధిర ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో తీర్థయాత్రల స్పెషల్ బస్సు ప్రారంభం

మధిర, ఆగస్టు 02 జనంసాక్షి:
మధిర టీఎస్ఆర్టిసి డిపో నుండి శనివారంతెల్లవారుజామున 03:00 గం..లకు మధిర నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం,ర్యాలీ జగన్మోహిని సమేత శ్రీ కేశవ స్వామి ప్రసిద్ధ దేవాలయం, అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాలకు డీలక్స్ బస్సులను మధిర డిపో నుండి ఏర్పాటు చేయగా ఈ తీర్థయాత్ర బస్సులను మధిర డిపో మేనేజర్ డి.శంకర్ రావు చేతులు మీదుగా పూజ కార్యక్రమం అనంతరం ప్రారంభించడం జరిగింది. భక్తుల కోరిక మేరకు భవిష్యత్తులో కూడా ఇలాంటి తీర్థయాత్రలు ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా 35 మంది ప్రయాణికులు ఉంటే ఏ రోజైనా ఎక్కడికైనా (యాత్రలకు) బస్సును ఏర్పాటు చూస్తామని డిపో మేనేజర్ తెలిపారు. మధిర డిపో నుండి తీర్థ యాత్రలకు బస్సును ఏర్పాటు చేసినందుకు ప్రయాణికులు, భక్తులు డిపో మేనేజర్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ఎం సి G.వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఇంచార్జ్ B. వెంకటేశ్వర్లు మధిర బస్టాండ్ కంట్రోలర్ ఎం.రామచంద్రరావు, కేవి రెడ్డి,విలేజ్ బస్ ఆఫీసర్ , ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత దీక్షలను జయప్రదం చేయాలి

### జాగృతి ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు రాజేందర్ నాయక్



**టేకులపల్లి,ఆగస్టు 2 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధ హక్కులు కల్పించే వరకు తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని ఇల్లెందు నియోజకవర్గ జాగృతి అధ్యక్షులు మాలోత్ రాజేందర్ నాయక్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు లకావత్ సురేష్ అన్నారు. శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల ఆమోదం కోసం హైదరాబాద్లో ఈనెల 4,5,6,7 తేదీలలో జరిగే జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, గత సంవత్సర కాలంగా కవితక్క జాగృతి సంస్థ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుందని అన్నారు. కవితక్క పోరాట ఫలితంగా హడావుడిగా క్యాబినెట్లో ఆర్డినెన్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని అన్నారు. రిజర్వేషన్లు అమలు అయ్యేంత వరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. హైదరాబాదులో కవితక్క నిరాహార దీక్షను ప్రజలు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జాగృతి మండల కన్వీనర్ ఆమెడ రేణుక, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లాలు నాయక్,అరవింద్, సురేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదల దృష్ట్యా సమీక్షా సమావేశం

### పాల్గొన్న ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

**భద్రాచలం ఆగస్టు 02 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణంలో సబ్ కలెక్టర్ నిర్వహించిన గోదావరి వరదలపై సమీక్ష సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. 2025 సంవత్సరానికి గాను గోదావరి వరదలు సంభవించినపుడు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తల వెంకటరావు మాట్లాడుతూ వరదలు సంభవిస్తే పోలీస్, ప్రభుత్వ అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందంతో సహాయ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వా ధికారులకు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్, స్థానిక ఎమ్మార్వో, ఎన్డీఆర్ఎఫ్ బృందం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ స్పందన

**టేకులపల్లి, ఆగస్టు 2 (జనంసాక్షి):**
సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రక్త నమోనాలను సేకరించాలని జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ స్పందన అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్ లో చేస్తున్న రక్త పరీక్షల వివరాలను అడిగి తెలుసుకుని సంబంధించిన రికార్డులని పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ రాజుకి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు. జ్వరం లక్షణాలు ఉన్న వారికి డెంగ్యూ, మలేరియా నిర్ధారణ కొరకు త్వరితగతిన ఫలితం తేలే ఆర్డిటి పరీక్షలు నిర్వహించి ఎలీసా పరీక్ష నిర్ధారణ కొరకు తెలంగాణ హబ్ పరీక్షా కేంద్రానికి రక్త నమోనాలను పంపించవలసింది గా ఆదేశించారు క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈ సీజన్ లో వచ్చే వ్యాధు లపై బాగా దృష్టి పెట్టాలని, అలాగే దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై దోమలు పుట్టకుండా పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడా నికి అవసరమైన రక్షణ చర్యలపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి



శుక్రవారం, మంగళవారం డ్రై డే విధిగా నిర్వహించా లని జ్వర పీడితులను గుర్తించడానికి ప్రతి నెల 7వ తారీకు నుండి 17వ తారీకు వరకు గ్రామాలలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని గత సంవత్సరం డెంగ్యూ మలేరియా నమోదైన హై రిస్క్ గ్రామాలలో ప్రత్యేక సర్వే చేసి అనుమానితుల్ని గుర్తించి తగు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించాలని పారామెడికల్ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, పారిశు ధ్య సిబ్బంది సహకారం తీసుకొని గ్రామాలలో చెత్తాచెదారం నీటి నిల్వలు లేకుండా చేయడం వల్ల ఈ సీజనల్ వ్యాధుల్ని మనం సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని డాక్టర్ స్పందన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, స్టాఫ్ నర్స్ జగదాంబ, సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు,కౌసల్య సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఫార్మసిస్ట్ కిరణ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.